


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

**ఆదిలాబాద్**

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 25 సెప్టెంబర్ 2025 పేజీలు 03


## 73 ఎన్ కౌంటర్‌లలో 685 మంది విప్లవకారులను హత్యచేసిన కేంద్ర ప్రభుత్వం

### - దండకారణ్యంలో 370 పారామిలిటరీ క్యాంపులను ఎత్తి వేయాలి - ఎన్కౌంటర్ హత్యలతో విప్లవోద్యమం ఆపలేరు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

ఆపరేషన్ కాగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో ఇప్పటి వరకు 685 మంది విప్లవ కారులను ఎంకౌంటర్ల పేరుతో కాల్చి చంపుతూ హత్యకాండాకు పాల్పడుతుందని విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పినాక పాణి అన్నారు. ( మిగితా...2లో )



## నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించడం కోసం వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

### పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు

## వెంటనే పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో పాఠశాలలలో మౌలిక వసతులు, తరగతి గదుల నిర్మాణం, అదనపు గదుల నిర్మాణం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మూత్రశాలలు, బాలికల కొరకు ప్రత్యేక మూత్రశాలలు, విద్యుత్ సరఫరా, గదుల నిర్మాణాలు, అదనపు గదుల నిర్మాణాలు ఇతర పనులు వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానమంత్రి జూగా, ప్రధానమంత్రి జన్ మన్ పథకాల క్రింద చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో విద్యారంగంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిలిచిపోయిన పనులపై సంబంధిత గుత్తేదారులతో సంప్రదించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### విదేశీ విద్యా నిధి పథకం కొరకు షెడ్యూల్డ్ కులాల

## విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్

**మంచిర్యాల,సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

2025 – 26 సంవత్సరానికి గాను విదేశీ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యు.ఎస్.ఎ.,యు.కె.,ఆస్ట్రేలియా, కెనడా,సింగపూర్,జర్మనీ,జపాన్,సౌత్ కొరియా,న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులలో చదవాలనుకునే షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు నవంబర్ 19వ తేదీ లోగా ఆన్ లైన్‌లో www.telangana.epass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు జిల్లాకు చెందిన షెడ్యూల్డ్ కులముల వారై ఉండాలని, వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, పి.జి. చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, టి.ఓ.ఈ.ఎఫ్.ఎల్./ ఐ.ఈ.ఎల్.టి.ఎస్./ జి.ఆర్.ఈ./ జి.ఎం.ఎ.టి. ఎక్కువ శాతం అర్హత, పాస్ పోర్ట్, వీసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని, ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



### ప్రగతి యూత్ ఆధ్వర్యంలో

## దుర్గా మాత మండపం వద్ద నిత్యన్నదానం

**కడెం, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ప్రగతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి 23 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మ వారు శాఖంబారి దేవి అవతారం లో దర్శనం ఇచ్చారు. యూత్ సభ్యులు గత ఐదు సంవత్సరాలనుండి దేవి నవరాత్రులలో తొమ్మిది రోజులు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవిగా ఈ దుర్గాదేవిని ప్రతి రోజు గ్రామ ప్రజలతో పాటు, చుట్టూ ప్రక్క గ్రామాల భక్తులు కూడా వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. ఇట్టి నవరాత్రులలో ప్రగతి యూత్ వారు నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా భక్తులను యూత్ సభ్యులు కోరారు. ( మిగితా..2లో )



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సిరికొండ,సూర్య మేజర్ న్యూస్,**సిరికొండ గ్రామానికి చెందిన కాల్వ కవిత సుర కమలాబాయి, దొండే మహానంద బాయికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యాయి. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో సిరికొండ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ఎమ్మెల్యే జాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెంటన్న, రంజాన్,చందు,లతీఫ్, రాజు, విజయ్, రోహిదాస్,మల్లారెడ్డి, బియ్యాల మల్లేష్, నర్సయ్య, డాక్టర్ మల్లేష్, గంగన్న, గణేష్, భీమన్న, సాయన్న, నరేష్, అంజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా, ఎరువులు పంట సాగుకు అనుగుణంగా పంపిణీ చేయాలి



### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి..

అనంతరం హాజీపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్ పాండేతో కలిసి సందర్శించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాతీయ రహదారి 63 నిర్మాణంలో భాగంగా భూసేకరణ కార్యక్రమానికి సంబంధించి అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా ధ్రువ పత్రాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ.సజ్జత్



భాషా,ఈ.ఈ.లక్ష్మీనారాయణ,ఎ.ఈ.ఈ.అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి యూత్ ఆధ్వర్యంలో దుర్గా మాత మండపం వద్ద నిత్యన్నదానం

మొదటి పేజీ తరువాయి...

### రోజు వారి కార్యక్రమాలు

ఉత్సవాల్లో భాగంగా గురువారం నిత్య పూజతో బోనాలు కార్యక్రమం ఉంటుందని సభ్యులు తెలిపారు. ఇట్టి బోనాల కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలి అని అన్నారు. నిత్య పూజలతో పాటు శుక్రవారం మహాలక్ష్మి కుంకుమ పూజ, అనంతరం విద్యార్థులచే దేవి పూజ, శనివారం లలితా త్రిపుర సుందరి అమ్మవారి పల్లకి సేవ, ఆదివారం 108 రకాల నైవేద్యాలతో పూజ కార్యక్రమం, సోమవారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం, మంగళ వారం అమ్మెవారికి రోజు కట్టిన చీరాల వేలం పాట కార్యక్రమం, అనంతరం మండపం వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, బుధవారం రోజున మహిషాసుర మర్ధిని , అమ్మ వారి ఊరేగింపు అనంతరం నిమజ్జన కార్యక్రమం ఉంటుందని యూత్ సభ్యులు తెలిపారు.

## యూరియా, ఎరువులు పంట సాగుకు అనుగుణంగా పంపిణీ చేయాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా, ఎరువులు కార్యచరణ ప్రకారం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్



కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సహకార శాఖ అధికారి బిక్కులతో కలిసి మండల వ్యవసాయ అధికారులతో యూరియా,ఎరువుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా, ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో కార్యచరణ ప్రకారం రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని,ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా,ఎరువుల నిల్వలు పరిశీలించి దుకాణ యజమానులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ – పాస్ మిషన్లలో నమోదు చేయబడిన వివరాలు, సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలలో ఎలాంటి విభేదాలు ఉండకూడదని తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఫర్టిలైజర్ దుకాణాల నుండి అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారి వివరాలు పరిశీలించాలని,కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేసి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని,ఫర్టిలైజర్ దుకాణంలో ధరల వివరాలు,నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. పంట సాగు చేస్తున్న రైతులు, సాగు చేయని రైతుల వివరాలు సేకరించి నివేదిక అందించాలని తెలిపారు. కాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటల వివరాలు, సాగు మెళకువలు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.పంట సాగు విస్తీర్ణం, యూరియా,ఎరువుల పంపిణీ,పంట సాగు చేసే రైతుల వివరాలు తదితర అన్ని అంశాలు అనుసంధానమై ఉంటాయని, నివేదిక స్పష్టంగా ఉన్నట్లయితే వరి ధాన్యం,పత్తి,ఇతర పంటల దిగుబడి,కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 1 వేయి 560 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముందని, 1 వేయి 600 మెట్రిక్ టన్నులు అందించడం జరుగుతుందని,మిగిలిన మొత్తాన్ని నిల్వ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ ఒక్కరు మృతి

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఉట్నూర్ మండలంలోని శంకర్ నాయక్ తండా గ్రామానికి చెందిన జాదవ్. బలిరామ్ వయసు (73) వృత్తి వ్యవసాయం మంగళవారం మధ్యాహ్నం శంకర్ తండా నుండి తమ్ముని భార్యను చికిత్స నిమిత్తం హస్నాపూర్ ఆసుపత్రికి తీసుకెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా శంకర్ తండా గ్రామం లోపల వెళ్లే సమయంలో వెనుక నుండి అతివేగంగా వస్తున్న మాక్స్ బులోరో వాహనం ద్విచక్ర వాహనం పై వెళ్తున్న జాదవ్ బలిరామ్ జాదవ్ మల్లేశ్వరి ను వెనుక నుండి ఢీ కొనడంతో అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రథమ చికిత్స నిమితం ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు.అక్కడనుండి మెరుగైన వైద్యం కోసండాక్టర్ లు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి కి రిఫర్స్ చేశారు. రిమ్స్ ఆస్పత్రి నుండి హైదరాబాద్ కి తరలించరు. హైదరాబాద్ వెళ్లే మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. అనంతరం ఉట్నూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తులు చేస్తున్నట్లు ఎస్ ఐ ప్రవీణ్ తెలిపారు.

## 73 ఎన్‌కౌంటర్‌లలో 685 మంది విప్లవకారులను హత్యచేసిన కేంద్ర ప్రభుత్వం

### - దండకారణ్యంలో 370 పారామిలిటరీ క్యాంపులను ఎత్తి వేయాలి - ఎన్కౌంటర్ హత్యలతో విప్లవోద్యమం ఆపలేరు.

మొదటి పేజీ తరువాయి...

మావోయిస్టు పార్టీ రాష్ట్రకమిటి సభ్యుడు జాడి వెంకటి సంస్మరణ సభ బుధవారం సాయంత్రం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామంలో జరిగింది. ఈ సంస్మరణ సభలో ముఖ్యతిదిగా పినాక పాణి పాల్గొని. ప్రసంఘించారు. దండకారణ్యంలో దాగి ఉన్న లక్షల కోట్ల రూపాయల విలువగల ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు వాటికి రక్షణగా ఉన్న మావోయిస్టు లను, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా కక్షగట్టి మావోయిస్టు లను కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంతాపస భలో పాల్గొన్న పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పద్మకుమారి, శాంతక్క, మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మహ్మద్ హుస్సే న్ లు మాట్లాడారు. గాయాభంద్





తో పాటు ఇటీవల చత్తిస్ ఘడ్ లో జరిగిన కాడారి సత్యనారాయణ రెడ్డి, రామ చంద్రారెడ్డిల ఎంకౌంటర్ల పై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ఆయుధాలు విడుతున్నట్లు ఒక కేంద్ర కమిటీ సభ్యుడు ప్రకటించాడని అది ఆయన వ్యక్తి ఘత ప్రకటనే అన్నారు. ఆయుధాలు విడాలానేది కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. భారతదేశంలో కేంద్ర పారామిలిటరీ బాలాగాలతో కేంద్ర ప్రభుత్వం నెత్తిరుటేరులను పారిస్తుందన్నారు. కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా సాగిస్తున్న మానవ హనాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ప్రశ్నించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బెల్లంపల్లి అనేక మంది విప్లవ కారులను కన్న గొప్ప పట్టణమన్నారు. ఇక్కడేందరో మావోయిస్టు పార్టీలో పని చేసి అమరులైన త్యాగదనులున్నారని వారిలో ఒకరు జాడి వెంకటి అన్నారు. విప్లవ కారులకు చావు ఉన్నా విప్లవొద్యమానికి ఏనాడు చావు ఉండదన్నారు. ఈ సంతాప సభ కు ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ చందపాషా, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్య దర్శి మాధన కుమార స్వామీ, విరసం నాయకుడు బాల సాని రాజన్న, ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లా ప్రజాసంఘాల నాయకులు బొంకూరు లక్ష్మణ్, సారయ్య, జాడి పోషన్న, పర్వతాలు, జైపాల్ సింగ్,అంజమ్మ, కొమ్మర లక్ష్మణ్ పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. అంతకు ముందు జాడీ వెంకటి కుటుంబీకులు వెంకటి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కళాకారులు పాడిన విప్లవ గేయాలు ఆకట్టు కున్నాయి.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..ఏబీవీపీ

**బేల,సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా వ్యాప్తంగా దసరా సెలవుల్లో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని ఏబీవీపీ జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ శివానిత్ వార్ ఓం ప్రకాష్ అన్నారు. బుధవారం బేల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ,నిబంధనల మేరకు




అన్ని యాజమాన్యాల కింద నడుస్తున్న విద్యా సంస్థలు దసరా సెలవులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మండల కేంద్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏబీవీపీ మాడవార్ హరీష్ రెడ్డి,రేసు మనోజ్ రెడ్డి,తరుణ్ నాకపురే,కన్నె సాయి రెడ్డి,పోల్కట్ బాలాజీ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మండల నుంచి ఇంద్రవెల్లి వరకు పాదయాత్రతో బయలుదేరిన సంఘం నాయకులు

**సిరికొండ, సెప్టెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్**

ఎస్టి జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని ప్రధాన డిమాండ్‌తో బుధవారం సిరికొండ మండల కేంద్రం నుంచి ఇంద్రవెల్లి వరకు పాదయాత్రతో బయలుదేరిన సంఘం నాయకులు మార్కెట్‌యార్డ్‌లో భారీ బహిరంగ సభ జరగనుంది. ప్రతి గ్రామం నుంచి ప్రజలు, గ్రామ పటేల్‌లు, దేవరీలు, సార్మేడిలు, యువకులు మహిళలు యువతులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఇంద్రవెల్లి రగల్ జెండా నుంచి మార్కెట్‌యార్డ్ వరకు నిర్వహించారు. కావున అందరూ నేరుగా





మార్కెట్‌యార్డ్ వద్దకు చేరుకుని సభలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుంరం యాదవ్ రావ్,తుడుం దెబ్బ కుమరం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కోట్నక్ పాండు, రీమ్మ సార్మేడి అమృత్ రావ్,తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు పెందుర్ అనిల్ కుమార్, విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు సిడం నాగోరావ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందుర్ మహేంద్ర, ఆదివాసీ సంఘాల నాయకులు భారీక్ రావ్,జంగు, లక్ష్మణ్,తుడుం దెబ్బ నాయకులు విద్యార్థి సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

### లక్ష తొంబయి వేల మద్యం ఇరువైనాలుగు వేల

## పటికి బెల్లం ధ్వంసం చేసిన ఎక్సైజ్, పోలీసులు





**నేరడిగొండ సెప్టెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్**

ఎలక్షన్లలో దొరికిన మద్యం కిరణా షాపుల్లో దొరికిన పటికి బెల్లం ను గురువారం రోజున ఎక్సైజ్ మరియు పోలీసులు పటికి బిల్లమును సావర్గం బ్రిడ్జి దగ్గర ఉన్నవాగులో పడవేశారు. మద్యం సీసాలను డంపింగ్ ఏరియాలో జెసిబితో తొక్కించారు. మద్యం బాటిల్ల విలువ 1,90,000 ఉంటుందని అలాగే పటికీ బెల్లం విలువ 24 వేల వరకు ఉంటుందని ఎక్సైజ్ సీఐ జూలీ ఫికర్ తెలిపారు. ధ్వంసం చేసిన కార్యక్రమంలో ఎస్.ఐ ఇమ్రాన్ ఖాన్, ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### శాంతి స్టేడియం లో

## ఫ్యామిలీ డే సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ క్రిష్ణ కాలనీలో గల శాంతి స్టేడియంలో 29 సెప్టెంబర్ 2025 సాయంత్రం 06.00 గంటల నుండి జరగబోవు ఫ్యామిలీ డే, సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓ టు జిఎం ఎన్.



సత్యనారాయణ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలోని క్రిష్ణ కాలనీలో గల శాంతి స్టేడియంలో ఫ్యామిలీ డే సద్దుల బతుకమ్మ కార్యక్రమానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని చెప్పారు. శాంతి స్టేడియం ముందు గల శివుడి విగ్రహం దగ్గర నీటి కొలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే స్టేడియం ఆవరణలో బతుకమ్మ ఆడుకోవడానికి తగినన్ని లైట్లు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ బతుకమ్మలకు మొదటి, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అలాగే మొదటగా శాంతి స్టేడియంలోనికి తీసుకు వచ్చిన బతుకమ్మకు బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, సివిల్ ఇంజనీర్ గుండె రావు, ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ రాకేష్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

### గోసంపల్లి గ్రామానికి చెందిన

## గడ్డం ఎల్లయ్య ఉరి వేసుకొని ఆత్మహత్య

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్:**

గోసంపల్లి గ్రామానికి చెందిన గడ్డం ఎల్లయ్య తండ్రి పేరు గంగారాం వయసు 45 సంవత్సరాలు కులము బేడ బుడగ జంగం వృత్తి లేబర్ అను అతను ఈరోజు ఉదయం నాలుగున్నర గంటల సమయంలో ఇంటి నుండి బయటకి వెళ్లి పోయినాడు ఉదయం అందాజా ఆరు గంటల సమయంలో



అతని కుటుంబ సభ్యులు ఇంట్లో చూడగా సదరు వ్యక్తి ఇంట్లో కనబడకపోయేసరికి అతని కుటుంబ సభ్యులు గోసంపల్లి గ్రామ చుట్టుపక్కల ప్రాంతాలలో వెతకగా గోసంపల్లి శివారులో గల కొండేరి రాజేశ్వర్ అను అతని మామిడి తోటలో మామిడి చెట్టు కొమ్మకు రెడ్ కలర్ చున్నీతో ఉరేసుకొని ఉన్నాడు అతని మృతికి గల కారణాలను తెలుసుకొనగా రెండు నెలల క్రితం అతనికి పాము కుట్టడం వల్ల వైద్య ఖర్చుల గురించి అప్పులు ఎక్కువై ఆ అప్పులు తీర్చలేక ఆర్థిక బాధలు ఎక్కువై అప్పుల బాధతో మరియు ట్రీట్మెంట్ కి ఖర్చులు ఎక్కువ అవుతున్నయని మామిడి చెట్టుకు ఉరి చేసుకుని చనిపోయినాడు అని అతని కుటుంబ సభ్యులు తెలిపినారు అతని మృతిపై ఎలాంటి అనుమానం లేదు అని తెలిపినారు.

## విద్యార్థినిలతో బతుకమ్మ ఆడిన పోలీస్ అక్కలు

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఏఆర్ఎస్ కళాశాలలో నిర్వహించిన ముందస్తు బతుకమ్మ ఉత్సవాలలో విద్యార్థినితో కలిసి పోలీస్ అక్కలు బతుకమ్మ ఆడినారు. ఎస్పీ ఆదేశాల మేరకు తాము బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మహిళా సబ్ ఇన్స్పెక్టర్ జ్యోతిమని, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు మల్లేశ్వరి, నర్మద పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## జాతీయ సేవా పథ దినోత్సవం

**నేరడిగొండ సెప్టెంబర్ 24 సూర్య మెజర్ న్యూస్:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఏన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సేవాపథ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా అధ్యాపకులు నాగోరావ్ ఎన్ ఎస్ ఎస్ గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అలాగే సేవ దృక్పథం అలవాటు చేయడంకోసం ఉపయోగపడుతుందని తెలిపారు. అధ్యాపకులు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

**భైంసా రూరల్,సెప్టెంబర్ 24,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలో నూతన గ్రామ అభివృద్ధి కార్యవర్గ కమిటీనీ బుధవారం ఎన్నుకోవడం జరిగింది.గ్రామ అభివృద్ధి అధ్యక్షులుగా



నరసింహారెడ్డి, దేవాదాయ కమిటీ అధ్యక్షులుగా రవీందర్ రెడ్డి,కోశాధికారిగా గణేష్,సుభాష్ లను మరియు తదితర సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ విజయ్ కుమార్,గ్రామపెద్దలు మధుసూదన్ రెడ్డి,శేషనారయణ,సాయినాథ్,హైమద్,గంగారెడ్డి,రాజేశ్వరరావు పటేల్,వెంకటేశ్,శ్రీకాంత్ రెడ్డి,మరకంటి భోజన్న, మార్కంటి హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండ మండల నుంచి ఇంద్రవెల్లి వరకు పాదయాత్రతో బయలుదేరిన ఆదివాసీ సంఘం నాయకులు

### ఇంద్రవెల్లి మార్కెట్ యార్డ్‌లో బహిరంగ సభ

**సిరికొండ, సెప్టెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్:**

ఎస్టి జాబితా నుంచి లంబాడాలను తొలగించాలని ప్రధాన డిమాండ్‌తో బుధవారం సిరికొండ మండల కేంద్రం నుంచి ఇంద్రవెల్లి వరకు పాదయాత్రతో బయలుదేరిన సంఘం నాయకులు మార్కెట్‌యార్డ్‌లో భారీ



బహిరంగ సభ జరగనుంది. ప్రతి గ్రామం నుంచి ప్రజలు, గ్రామ పటేల్‌లు, దేవరీలు, సార్మేడిలు, యువకులు మహిళలు యువతులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఇంద్రవెల్లి రగల్ జెండా నుంచి మార్కెట్‌యార్డ్ వరకు నిర్వహించారు. కావున అందరూ నేరుగా మార్కెట్‌యార్డ్ వద్దకు చేరుకుని సభలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుంరం యాదవ్ రావ్,తుడుం దెబ్బ కుమరం భీం ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు కోట్నాక్ పాండు, రీమ్మ సార్మేడి అమృత్ రావ్,తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు పెందుర్ అనిల్ కుమార్, విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులు సిడం నాగోరావ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు పెందుర్ మహేంద్ర, ఆదివాసీ సంఘాల నాయకులు భారీక్ రావ్,జంగు, లక్ష్మణ్,తుడుం దెబ్బ నాయకులు విద్యార్థి సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**వాంకిడి, సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కేబి ఉట్నూర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్, మగ్గం వర్క్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ గౌస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు అక్టోబర్ 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని, అక్టోబర్ 6 నుంచి కుట్టు మిషన్, 8వ తేది నుంచి మగ్గం వర్క్ శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. శిక్షణ లములో ఉచిత వసతి, ఉచిత భోజనం, బస్సు చార్జీలు, రెండు జతల యూని ఫామ్స్, టూల్ కిట్స్, శిక్షణ అనంతరం కోర్సు దృవీకరణ పత్రం ఇవ్వనున్నారు. మరిన్ని వివరాలకు 9949412159,8985633226.9441530494,8096093085 నం, సంప్రదించాలని కోరారు.

## కోల్ ఇండియా పోటీలకు బెల్లంపల్లి స్కై జిమ్ బాడీ బిల్డర్లు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్రలోని నాగపూర్ లో అక్టోబర్ నెలలో జరగనున్న కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు బెల్లంపల్లి స్కై జిమ్ బాడీ బిల్డర్లు ఎంపికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి సిఈఆర్




క్లబ్ లో మంగళవారం జరిగిన సింగరేణి కంపెనీ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి ఉద్యోగులైన జనగామ మొగిలి 75 కిలోల విభాగంలో, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో ప్రథమ స్థానం పొంది కోల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారు. అలాగే పులి శెట్టి కృష్ణ స్వామి 55 కిలోల విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా స్కై జిమ్ లో శిక్షణ పొందుతున్నారు. కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన వీరిని జిమ్ కోచ్ పన్నాల సదానందం, జిమ్ నిర్వాహకులు సిర్ర బాలకృష్ణ, జంబోజు చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..ఏబీవీపీ

**బేల, సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా వ్యాప్తంగా దసరా సెలవుల్లో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహిస్తే అడ్డుకుంటామని ఏబీవీపీ జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ శివానిత్ వార్ ఓం ప్రకాష్ అన్నారు. బుధవారం బేల మండల కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ,నిబంధనల మేరకు అన్ని యాజమాన్యాల కింద నడుస్తున్న



విద్యా సంస్థలు దసరా సెలవులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మండల కేంద్రంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తరగతుల పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏబీవీపీ మాడవార్ హరీష్ రెడ్డి,రేసు మనోజ్ రెడ్డి,తరుణ్ నాకపురే,కన్నె సాయి రెడ్డి,పోల్కట్ బాలాజీ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ప్లాస్టిక్ రైడ్

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 23 సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆదేశాల మేరకు



ఖానాపూర్ పట్టణంలో మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ రైడ్ నిర్వహించినారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణం యజమానులకు జరిమానా విధించినారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పోశెట్టి, ఇన్వాల్ మెంట్ ఇంజనీర్ చేతన్, శానిటేషన్ సూపర్వైజర్ మానాల శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న రావణబ్రహ్మ ఏకపాత్రాభినయం

**కుబీర్, సెప్టెంబర్ 24, సూర్య మేజర్ న్యూస్:**

కుబీర్ మండల కేంద్రంలోని దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రముఖ సినీ ఆర్టిస్ట్ బాపనపల్లి వెంకటస్వామి రావణబ్రహ్మ ఏకపాత్రాభినయం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ వద్నం జ్యోతి నాగేశ్వర్ మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ అంతరించిపోతున్న కళకు ప్రాణం పోస్తున్న ఘనత వెంకటస్వామిది అని కొనియాడారు. అనంతరం ప్రపంచ స్థాయి కళాకారుడు వెంకటస్వామిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కుబీర్ మండల అధ్యక్షులు ఏశాల దత్తాత్రి,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

